సాక్షి
జగిత్యాల

I

గురువారం । 25 । ఏప్రిల్ । 2024

భళా.. బాలిక



- ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన బాలికలు
- సెకండియర్ కన్నా తక్కువగా ఫస్టియర్ రిజల్ట్స్
- అగ్రభాగంలో కరీంనగర్, ఆఖరున పెద్దపల్లి
- ఒకేషనల్‌లో అగ్రభాగంలో నిలిచిన పెద్దపల్లి

ప్రథమ సంవత్సరం విద్యార్థుల హాజరు.. ఫలితాలు

జిల్లా	హాజరు	ఉత్తీర్ణత	శాతం
కరీంనగర్	15,058	9,548	63.41
రాజన్నసిరిసిల్ల	3,542	2,047	57.79
జగిత్యాల	5,717	2,955	51.69
పెద్దపల్లి	4,120	1,908	46.31

ద్వితీయ సంవత్సరం

జిల్లా	హాజరు	ఉత్తీర్ణత	శాతం
కరీంనగర్	13,407	9,974	74.39
రాజన్నసిరిసిల్ల	3,180	2,083	65.05
జగిత్యాల	5,741	3,691	64.29
పెద్దపల్లి	4,007	2,377	59.32

సాక్షిప్రతినిధి, కరీంనగర్: ఇంటర్ ఫలితాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో బాలికలు సత్తాచాటారు. బుధవారం ప్రకటించిన మొదటి, రెండో విద్యా సంవత్సర ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్ రాష్ట్రంలోనే 5వ, 4వ ర్యాంకులు సాధించి సత్తా చాటింది. సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల పరిధిలో తక్కువ ఫలితాలు నమోదవడం గమనార్హం. మొదటి సంవత్సరం విద్యార్థుల కన్నా రెండో సంవత్సరం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. మొత్తంగా ఇంటర్ రెండు విద్యా సంవత్సరాల్లో కరీంనగర్ అగ్రభాగం దక్కించుకోగా, ఆఖరుస్థానంలో పెద్దపల్లి, రెండు, మూడు స్థానాల్లో సిరిసిల్ల, జగిత్యాల నిలిచాయి. రెగ్యులర్ ఇంటర్‌లో ముందంజలో ఉన్న కరీంనగర్ ఒకేషన్‌లో వెనకబడగా, పెద్దపల్లి జిల్లా ఒకేషనల్‌లో అగ్రభాగాన నిలవడం గమనార్హం.

బాలికలదే పైచేయి..

మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో కరీంనగర్ 5వ స్థానంలో, రాజన్నసిరిసిల్ల 13వ, జగిత్యాల 25వ, పెద్దపల్లి 31వ స్థానంలో నిలిచాయి. సెకండియర్ ఫలితాల్లో కరీంనగర్ నాలుగోస్థానం, రాజన్నసిరిసిల్ల 15వ, జగిత్యాల 21వ, పెద్దపల్లి 31వ స్థానం దక్కించుకున్నాయి. ఈ ఫలితాల్లోనూ బాలికలే హవా చాటారు. కరీంనగర్‌లో బాలురు 56.13శాతం, బాలికలు 63.41 శాతం, సిరిసిల్లలో బాలురు 45శాతం, బాలికలు 57.79శాతం, జగిత్యాలలో బాలురు 36శాతం, బాలికలు 51.69శాతం, పెద్దపల్లిలో బాలురు 31.45, బాలికలు 46.31శాతం మేర ఫలితాలు సాధించారు.

ఒకేషనల్‌లో ఇలా..

ఉమ్మడి జిల్లాలో ఒకేషనల్ మొదటి సంవత్సరంలో పెద్దపల్లి 50.92శాతం, సిరిసిల్ల 47.73శాతంతో తొలి, రెండోస్థానాలు దక్కించుకోగా, జగిత్యాల 44.15శాతం, కరీంనగర్ 42.64 శాతంతో మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. ఒకేషనల్ రెండో సంవత్సరంలో పెద్దపల్లి 63.55శాతం, రాజన్నసిరిసిల్ల 63.01శాతం, కరీంనగర్ 57.62శాతం, జగిత్యాల 55.89శాతం ఫలితాలు సాధించాయి.

- మైనార్టీ జూనియర్ కళాశాలల్లో పెద్దపల్లి 74.63శాతం, కరీంనగర్ 72.46శాతం, జగిత్యాల 71.21శాతం. సిరిసిల్ల 53.66శాతం ఫలితాలు సాధించాయి.
- మోడల్ స్కూళ్లలో పెద్దపల్లి 49.83శాతం, కరీంనగర్ 47.61శాతం, జగిత్యాల 58.96శాతం, సిరిసిల్ల 59.29శాతం ఫలితాలు నమోదు చేశాయి.
- ఇక ప్రభుత్వ జూనియర్ కళాశాలల విషయానికి వస్తే పెద్దపల్లి 35.57శాతం, కరీంనగర్ 36.14శాతం, జగిత్యాల 38.59 శాతం, సిరిసిల్ల 46.86 శాతం ఉత్తీర్ణతను సాధించాయి.

గొల్లపల్లి 'మోడల్' విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

గొల్లపల్లి(ధర్మపురి): మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థిని వడ్లకొండ మయూరి ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో సీఈసీ విభాగంలో 479 మార్కులు సాధించింది. పల్లవి 464, స్ఫూర్తి 463 మార్కులతో సత్తా చాటారు. ఎంపీసీలో కలకోట శ్రీజ 466, వైష్ణవికి 461, హన్సికకు 460 మార్కులు వచ్చాయి. బైపీసీలో స్పందన 398, దీక్షిత 319 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె.సాహితికి 966, ఎస్.అక్షితకు 962, లక్ష్మీప్రసన్నకు 961, బైపీసీలో సుమలతకు 959, విక్టోరియాకు 934, శ్రావణ్‌కుమార్‌కు 880, సీఈసీలో జశ్వంత్‌కు 854, త్రిషకు 839, అజయ్‌కి 820 మార్కులు వచ్చాయని ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తెలిపారు. ఆయనతోపాటు అధ్యాపకులు వారిని అభినందించారు.



మాల విరమణ కోసం అంజన్న సన్నిధికి చేరిన స్వాములు



ఆంజనేయస్వామి దర్శనం కల్పిస్తున్న ఆలయ సూపరింటెండెంట్ సునీల్

అంజన్నా.. సల్లంగ సూడు

- కొండగట్టుకు పోటెత్తిన దీక్షాపరులు
- ఇరుముడుల సమర్పణ.. దీక్ష విరమణ
- ముగిసిన హనుమాన్ చిన్న జయంతి వేడుకలు



భక్తులకు సూచనలిస్తున్న సీఐ రవి



దీక్షాపరులు సమర్పించిన ఇరుముడులు

కొండగట్టు(చొప్పదండి): కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చిన్న జయంతి వేడుకలు బుధవారం ముగిశాయి. మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి మరుసటిరోజు ఉదయం వరకు దీక్షాపరులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఇరుముడులు సమర్పించి, దీక్ష విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలన్నీ కాషామయమవగా, శ్రీరామ జయరామ జయజయరామ, జై శ్రీరాం, జై హనుమాన్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు కలెక్టర్ యాస్మిన్‌బాషా, ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ చర్యలు తీసుకున్నారు. మల్యాల సీఐ రవి, ఆలయ ఈవో చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి, సేవలందించారు.

సుమారు 2 లక్షల మంది రాక..

హనుమాన్ చిన్న జయంతిని పురస్కరించుకొని కొండగట్టుకు 3 రోజుల్లో సుమారు 2 లక్షల మంది భక్తులు వచ్చారని ఆలయ అధికారులు తెలిపారు. ఘాట్‌రోడ్డు, బొజ్జపోతన్న, క్యూలైన్లు, మెట్లదారి ద్వారా వచ్చినవారికి రాత్రి సమయంలో పోలీసులు శ్రమించి, స్వామివారి దర్శనం కల్పించారు. అంజన్నా.. సల్లంగ సూడు.. వచ్చే ఏడాది మళ్లొస్తాం.. అంటూ భక్తులు స్వామివారిని వేడుకొని, స్వస్థలాలకు తిరుగుపయనమయ్యారు.

ముగిసిన శతచండీ మహాయాగం

ధర్మపురి: పట్టణంలో లోక కల్యాణార్థం నిర్వహిస్తున్న శతచండీ మహాయాగం బుధవారం ముగిసింది. శ్రీ సాయి శివబాలాజీ ఆలయ వ్యవస్థాపకుడు ఒజ్జల ప్రవీణ్‌శాస్త్రి ఆధ్వర్యంలో కాసర్ల వంశీకృష్ణ మంత్రోచ్చరణల మధ్య ఈ నెల 22న కార్యక్రమాన్ని ప్రారంభించారు. చివరి రోజు పుణ్యాహవచనము, చండీ పారాయణం, మహా పూర్ణాహుతి జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

కిక్కిరిసిన ఆలయాలు..

ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి, అనుబంధ ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా మంగళవారం కొండగట్టులో మొక్కులు చెల్లించిన అనంతరం ధర్మపురి పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. గోదావరిలో స్నానాలు ఆచరించి, స్వామివార్లను దర్శించుకున్నారు.



మహాపూర్ణాహుతి నిర్వహిస్తున్న పూజారులు

జగిత్యాల ఆర్టీసీ డిపోకు 40 ఏళ్లు



కేక్ కట్ చేస్తున్న డీఎం సునీత

జగిత్యాలటౌన్: జగిత్యాల ఆర్టీసీ డిపో 40 ఏళ్లు పూర్తిచేసుకోవడం ఆనందంగా ఉందని డిపో మేనేజర్ సునీత అన్నారు. విశ్రాంత ఉద్యోగి తొగిటి గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం డిపోలో కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. డీఎం మాట్లాడుతూ.. ఆర్టీసీ నష్టాల్లో ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో లాభాలు ఆర్జించిన ఏకైక డిపో జగిత్యాల అని తెలిపారు. ప్రయాణికులను గౌరవిస్తూ, క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. డిపో మనకు తల్లిలాంటిదని, దాన్ని కాపాడుకుంటేనే మన కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. విజిలెన్స్ అధికారి రవీందర్, అసిస్టెంట్ మేనేజర్ హిమబిందు, మెకా నికల్ ఫోర్‌మెన్ కవిత, డీసీ శేఖర్ తదితరులున్నారు.

ఓటుపై ట్రాన్స్‌జెండర్లకు అవగాహన



జగిత్యాల: ఓటు వేయడం అందరి బాధ్యత అని జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి వాణిశ్రీ అన్నారు. బుధవారం జగిత్యాలలో ట్రాన్స్‌జెండర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతిఒక్కరూ ఓటు వేయాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే సీ–విజిల్, ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వీప్ అధికారులు లక్ష్మీనారాయణ, చిత్రు పాల్గొన్నారు.

బీజేపీ రైతు, దళిత, గిరిజనుల వ్యతిరేకి

- ఐదేళ్లలో ఎంపీ అర్వింద్ చేసిందేంటో చెప్పాలి..
- కుల గణనకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది..
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టి.జీవన్‌రెడ్డి



నామినేషన్ వేస్తున్న ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, అనిల్

సుభాష్‌నగర్(నిజామాబాద్)/జగిత్యాలటౌన్: బీజేపీ రైతు, దళిత, గిరిజనుల వ్యతిరేక పార్టీ అని, ఆ పార్టీకి ఎలాంటి రాజకీయ, అభివృద్ధి, సంక్షేమ, రైతు విధానం లేదని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ కేవలం మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేసి ఓట్ల రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. బుధవారం ఆయన నిజామాబాద్ కలెక్టరేట్‌లో నామినేషన్ వేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా సమాజంలో నిరుపేద వర్గాలకు రిజర్వేషన్లు వర్తింపజేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం పదేళ్లలో ఏనాడూ దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎలాంటి సంక్షేమ పథకాలు అమల్జేయలేదని ఆరోపించారు. దేశ పురోగాభివృద్ధికి బీజేపీ వద్ద ఎలాంటి ఆలోచన, ప్రణాళిక లేదని ఎద్దేవా చేశారు. దేశంలోని రైతు సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ, ఉచిత విద్యుత్ సరఫరా లేదని రైతులు గ్రహించాలని సూచించారు. పసుపు బోర్డు ఎందుకు ఏర్పాటు చేయలేదని, చక్కెర కర్మాగారాలు తెరవలేదని, సెజ్‌లో వ్యవసాయాధారిత పరిశ్రమలు ఎందుకు నెలకొల్పలేదని అర్వింద్‌ను ప్రశ్నించారు. ఐదేళ్లలో ఆయన చేసిందేంటో చెప్పాలన్నారు.

పాకిస్తాన్, చైనాపై యుద్ధం..

కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో పాకిస్తాన్, చైనాపై యుద్ధం ప్రకటించిందని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏనాడు దేశం, జాతీయత కోసం బీజేపీ త్యాగాలు చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. దేశ ఐక్యత, సమగ్రత, సమైక్యత కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలు అర్పించారన్నారు. కుల గణనకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని వనరులతో దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్, బోధన్ నుంచి బీదర్ వరకు రైల్వేలైన్ ఏర్పాటు చేయిస్తానని అన్నారు. ఇందూరును స్మార్ట్ సిటీగా మారుస్తానన్నారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి, డీసీసీ ప్రధానకార్యదర్శి గడుగు గంగాధర్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కేశ వేణు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయం

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



ధర్మపురి: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురిలోని శ్రీలక్ష్మీనరసింహ కాలనీలో నూతనంగా నిర్మించనున్న రామాలయ కమాన్‌కు బుధవారం భూమిపూజ చేశారు. పట్టణ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం నిరంకారి భవన్‌లో సంత్ నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, కాంగ్రెస్ నాయకులు ఎస్.దినేశ్, వేముల రాజు, చిలుముల లక్ష్మణ్, అశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- అడిషనల్ కలెక్టర్ రాంబాబు



మల్లాపూర్(కోరుట్ల): ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. నిర్వాహకులు కేంద్రాల వద్ద రైతులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. సహకార శాఖ అడాప్షన్ అధికారి ఎండీ.నిజాముద్దీన్, తహసీల్దార్ వీరసింగ్, ప్యాక్స్ సీఈవో రమేశ్ తదితరులున్నారు.

నాణ్యత ఉంటేనే మిల్లులకు పంపించాలి

ఇబ్రహీంపట్నం(కోరుట్ల): నాణ్యత ఉన్న ధాన్యాన్నే మిల్లులకు పంపించాలని అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం, గోధూర్, అమ్మక్కపేట కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. నీడ కోసం షెడ్లు ఏర్పాటు చేయాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. తహసీల్దార్ ప్రసాద్, ఏవో దీపిక, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ ఉమాపతి తదితరులున్నారు.

పాపాలకు ప్రాయశ్చిత్తంగా బస్సు యాత్ర

- కేసీఆర్.. కపట రాజకీయాలు మాని, ప్రజలకు క్షమాపణ చెప్పు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ శ్రీనివాస్, పక్కన కాంగ్రెస్ నాయకులు

మేడిపల్లి(జగిత్యాల): వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయలుదేరినట్లు కేసీఆర్ బస్సు యాత్ర చేస్తున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విమర్శించారు. పదేళ్ల పాపాలకు ప్రాయశ్చిత్తంగా ఇప్పుడు ప్రజల దగ్గరకు వస్తున్నారని అన్నారు. కపట రాజకీయాలు మాని, తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిపల్లి మండలంలోని తొంబరావుపేటలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన చూసి ఓర్వలేక ప్రజలను రెచ్చగొట్టడానికి చేతి కర్ర పట్టుకొని మరీ బస్సు ఎక్కుతున్నారని మండిపడ్డారు. నిమిషం కూడా పోని కరెంటు, ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న ఆడబిడ్డలు, రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్యశ్రీ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దళిత బంధుతో దగా పడ్డ దళిత బిడ్డలు, బీసీ బంధు పేరిట మోసపోయిన బడుగు బలహీన వర్గాలవారితో మాట్లాడాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాని విద్యార్థులు, ఉద్యోగాలు రాని నిరుద్యోగులను కలవాలని, కూలిన మేడిగడ్డను చూడాలని, అవినీతి కంపు కొడుతున్న మిషన్ భగీరథ నీళ్లు తాగాలని, కూతురి లిక్కర్ స్టోరీ చెప్పాలని, కొడుకు ట్యాపింగ్ కథలు వినిపించాలని, అల్లుడి ఫాంహౌస్, సంతోష్ కబ్జా వ్యవహారాల గురించి చెప్పాలని సూచించారు. ఎంపీ ఎన్నికల్లో ఒకటో అరో సీట్లు గెలిపించుకోవడానికే బస్సు యాత్ర చేస్తున్నారని ప్రజలందరికీ తెలుసన్నారు. బీజేపీతో కుమ్మక్కై కాంగ్రెస్‌ను ఓడించాలని కేసీఆర్ ఆరాటపడుతున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆయన బస్సు ఫాంహౌస్ గేటు కూడా దాటదని పేర్కొన్నారు. నాయకులున్నారు.

కనులపండువగా శ్రీసీతారాముల రథోత్సవం




రథాన్ని లాగుతున్న భక్తులు



గుట్టపై స్వామివార్లకు పూజలు..

రాయికల్(జగిత్యాల): మండలంలోని తాట్లవాయిలో శ్రీసీతారాముల రథోత్సవం బుధవారం కనులపండువగా నిర్వహించారు. అర్చకులు చిలుకమర్రి శ్యాంసుందరాచారి, రంగాచార్యుల ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం రథంపై ఆలయం చుట్టూ తిప్పారు. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు ఉదయం గుట్టపైన గుహలో నుంచి వెళ్తూ స్వామివారిని దర్శించుకున్నారు.



గుహలో నుంచి వెళ్తూ..

పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- వీసీలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్



అల్లీపూర్ కొనుగోలు కేంద్రంలో అధికారులపై ఆగ్రహిస్తున్న కలెక్టర్ యాస్మిన్‌బాషా

జగిత్యాల: పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. బుధవారం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, తుది ఓటరు జాబితా రూపొందించాలన్నారు. వేసవి నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో నీడ, తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి రోజు గురువారం మధ్యాహ్నం 3 గంటల్లోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చే ప్రతీ అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. 26న నామినేషన్ల స్క్రూటినీ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఉంటుందన్నారు. 29న ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను హార్డ్, సాఫ్ట్‌కాపీల ద్వారా సమర్పించాలని తెలిపారు. మే 13న పోలింగ్ పకడ్బందీగా జరపాలన్నారు. కలెక్టర్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ.. పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, డిప్యూటీ సీఈవో రఘువరణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

రాయికల్(జగిత్యాల): జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించబోమని కలెక్టర్ యాస్మిన్ బాషా హెచ్చరించారు. బుధవారం అల్లీపూర్‌లో సహకార కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. తేమ శాతం, బరువు చూసే యంత్రాలపై ఎలాంటి ముద్రలు లేకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో 426 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 30,200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రైతులు సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అల్లీపూర్‌లో అల్లీపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించిన రైతుమిత్ర భవనాన్ని ప్రారంభించారు. డీసీఎస్‌వో వెంకటేశ్, తహసీల్దార్ ఖయ్యూం తదితరులున్నారు.

గంజాయి చోరీ కేసులో పురోగతి

- నిందితుల గుర్తింపు
- 2, 3 రోజుల్లో గంజాయి రికవరీ చేసి, అరెస్టు చూపనున్న పోలీసులు

జగిత్యాలక్రైం/సారంగాపూర్: సారంగాపూర్ పోలీస్‌స్టేషన్‌లో నుంచి గంజాయి మాయమైన కేసులో బాధ్యులను చేస్తూ ఇప్పటికే ఇద్దరు ఎస్సైలతోపాటు, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన విషయం విధితమే. తాజాగా ఈ కేసులో పురోగతి కనిపించింది. నిందితులను పట్టుకునేందుకు కాల్‌డేటా ఆధారంగా పోలీసులు చేసిన ప్రయత్నం సఫలమైంది. సారంగాపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు గంజాయి చోరీ చేసినట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని, విచారణ చేపట్టగా అసలు విషయం బయటపడింది.

8, 10 మంది పేర్లు వెల్లడి..

పోలీస్‌స్టేషన్‌లోని అంబులెన్స్ నుంచి గంజాయిని ఎత్తుకెళ్లినవారు అందులో కొంతవరకు విక్రయించారు. మరికొంత తమ స్నేహితుల వద్ద దాచి ఉంచారు. పోలీసుల అదుపులో ఉన్న ముగ్గురు విచారణలో 8, 10 మంది వ్యక్తుల పేర్లు వెల్లడించారు. దీంతో వారిని కూడా అదుపులోకి తీసుకొని, వివరాలు రాబడుతున్నారు. పోలీసులు 2, 3 రోజుల్లో గంజాయిని పూర్తిస్థాయిలో రికవరీ చేసి, నిందితుల అరెస్టు చూపనున్నట్లు సమాచారం.

క్లుప్తంగా

వేధింపులు భరించలేక వ్యాపారి ఆత్మహత్య


శంకరయ్య (ఫైల్)

ధర్మారం(ధర్మపురి): నంది మేడారం గ్రామానికి చెందిన వస్త్రవ్యాపారి లసెట్టి శంకరయ్య(53) ఆర్థిక లావాదేవీల విషయంలో వేధింపులు భరించలేక మంగళవారం రాత్రి గ్రామ శివారులోని మామిడితోటలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన దేవి భూమయ్యకు లసెట్టి శంకరయ్య రూ.2లక్షలు అప్పుగా ఇచ్చాడు. తన డబ్బులు తనకు ఇవ్వాలని భూమయ్యను శంకరయ్య పలుమార్లు అడిగాడు. ఈ విషయంలో ఇదే గ్రామానికి చెందిన గడ్డం రాజిరెడ్డి, గడ్డం శ్యాం సుందర్‌రెడ్డి, దేవి కొమురేశ్, సందనవేని పవన్, సామంతుల నర్సింగం జోక్యం చేసుకుని.. అప్పు విషయంలో శంకరయ్యను మానసిక వేధించారు. దీంతోనే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య విజయ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ప్రాణాలు తీసిన మధ్యవర్తిత్వం

గోదావరిఖని: ఉద్యోగం కో సం వహించిన మధ్యవర్తిత్వ్యే వ్యక్తి ప్రాణాలు తీసింది. వన్‌టౌన్ ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. స్థానిక సీతానగర్ కు చెందిన చందా ప్రసాద్ (44) మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. 2014లో మేకల యుగందర్.. పుట్ట సతీ శ్‌కు ఉద్యోగం పెట్టించేందుకు రూ.3లక్షలకు మా ట్లాడుకున్నారు. ఇందులో మధ్యవర్తిగా ప్రసాద్ వ్య వహరించాడు. అప్పటి నుంచి మేకల యుగంధద కు సింగరేణిలో ఉద్యోగం పెట్టించలేదు. డబ్బులు కూడా వాపస్ ఇవ్వలేదు. మధ్యవర్తిగా ఉన్న ప్రసా ద్‌ను ఉద్యోగం కోసం ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వా లని పుట్ట సతీశ్ బూతులు తిట్టాడు. గతంలో మరో భూవ్యవహారంలో ఖనికి చెందిన మట్ట యుగందర్‌రెడ్డి, జంగేటి రవికుమార్ ప్రసాద్ వద్ద డబ్బులు తీ సుకుని మోసం చేశారు. ఉద్యోగం కోసం ఇచ్చిన డ బ్బులు ఇవ్వాలని ఈనెల 22న రాత్రి పుట్ట సతీశ్, అ తని భార్య పుట్ట మౌనిక, తండ్రి పుట్ట కనకయ్య, త ల్లి పుట్ట పూలమ్మ కలిసి చందా ప్రసాద్ ఇంటికి వచ్చి బూతులు తిట్టారు. అవమానం భరించలేక ఈ నెల 23న ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు ప్రకటించారు.

ఇంటర్‌లో పేదింటి బిడ్డల సత్తా

- జిల్లాలోని ప్రభుత్వ కాలేజీల్లో చదివి, అత్యుత్తమ మార్కులు
- ప్రైవేటు కళాశాలలతో పోటీ పడి, విజయకేతనం

పేదింటి బిడ్డలు.. కష్టాలకోర్చారు.. ప్రభుత్వ కళాశాలల్లో చదివారు.. ప్రైవేట్ కాలేజీల విద్యార్థులతో పోటీపడి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో మెరిశారు. అత్యుత్తమ మార్కులతో తమ భవితకు బాటలు వేసుకున్నారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ విజయకేతనం ఎగురవేశారు. బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులపై ×సాక్షి₹ ప్రత్యేక కథనం.


అమ్మకు తోడుగా బీడీలు చేస్తున్న అనన్య

ఇబ్రహీంపట్నం(కోరుట్ల): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ సెకండియర్ విద్యార్థిని పి.అనన్య ఎంపీసీ విభాగంలో 970 మార్కులు సాధించి, కళాశాల టాపర్‌గా నిలిచింది. ఈమె ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామానికి చెందిన లింగం –సుమలత దంపతుల పెద్ద కుమార్తె. తల్లి బీడీలు చుడుతుండగా, తండ్రి ఉపాధి నిమిత్తం సింగపూర్ వెళ్లాడు. అనన్య ప్రతీరోజు కళాశాలకు వెళ్తూ ఇంటికి వచ్చాక తల్లికి తోడుగా బీడీలు చుడుతూ చదువుకుంది. తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలన్న లక్ష్యంతో చదివినట్లు ఆమె తెలిపింది.


అశ్విత

మల్యాల(చొప్పదండి): మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ బైపీసీలో కె.గాయత్రి, వి.అక్షర, కె.రిషిత, ఎ.మీనాక్షి 436, ఎంపీసీలో కె.సాహిత్య 467, ఎస్.దీపిక 465, కె.సాత్విక 465 మార్కులు, సెకండియర్ ఎంపీసీలో కె.కల్యాణి 988, మేది హాసిని 987, బైపీసీ టి.అశ్విత 990 మార్కులు సాధించారు. మల్యాల ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 23.91 శాతం, ద్వితీయ సంవత్సరం 53 శాతం, నూకపల్లి మోడల్ స్కూల్‌లో ప్రథమ సంవత్సరం 67 శాతం, ద్వితీయ సంవత్సరంలో 66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

తల్లిదండ్రులను కోల్పోయిన బాధలోనూ..


మీనాక్షి

తల్లిదండ్రులు కోల్పోయిన బాధలోనూ పట్టుదలతో చదివి, అత్యుత్తమ మార్కులు సాధించింది కొడిమ్యాల మండలంలోని హిమ్మత్‌రావుపేటకు చెందిన ఎ.మీనాక్షి. ఆమె తండ్రి మల్లయ్య 2020లో అనారోగ్యంతో మృతిచెందగా, తర్వాత తొమ్మిది రోజులకే తల్లి రాజమల్లవ్వ గుండెపోటుతో చనిపోయింది. ముగ్గురు ఆడపిల్లల్లో మీనాక్షి మూడో కూతురు. ఇద్దరికి వివాహాలయ్యాయి. గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అమ్మమ్మ సహకారంతో విజయం సాధించానని మీనాక్షి తెలిపింది.

సాహిత్యకు 467 మార్కులు..


కె.సాహిత్య

మల్లాపూర్ మండలంలోని దాంరాజ్‌పల్లికి చెందిన కె.సాహిత్య ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 467 మార్కులు సాధించింది. ఆమె తండ్రి తిరుపతి గతేడాది జూలైలో అనారోగ్యంతో మృతిచెందాడు. తల్లి శ్రీదేవి వ్యవసాయం చేస్తుండగా, అక్క బీటెక్ చదువుతోంది. కుటుంబసభ్యులను కోల్పోయినా పట్టుదలతో చదవి, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ అభినందించారు.


మనోజ్


సంపత్ రెడ్డి

కోరుట్ల రూరల్: మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించారు. ఎం.మనోజ్ ఎంపీసీ ఫస్టియర్‌లో 470 మార్కులకు గానూ 465 మార్కులు సాధించాడు. కె.సంపత్ రెడ్డి సెకండియర్ ఎంపీసీలో 1,000 మార్కులకు గానూ 990 మార్కులు సాధించాడు. బైపీసీ ఫస్టియర్‌లో జె.సంజీవ్ 440కి 426, ఐ.అక్షయ్‌కుమార్ 426 మార్కులు, బైపీసీ సెకండియర్‌లో పి.రిషి 1000 మార్కులకు 979 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ విద్యాసాగర్ తెలిపారు.

కల్లూర్ మోడల్ స్కూల్లో..

కోరుట్ల మండలం కల్లూర్ మాడల్ స్కూల్లో ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగంలో యోశాల సిరివల్లి 984, మామిడి సౌమ్య 975, బైపీసీలో కొక్కెర రక్షిత 963, సీఈసీలో భువన 901 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో నేమూరి స్పందన 461, ఈ.శృతి 407, సీఈసీలో మనీషా 500 మార్కులకు గానూ 402 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు.


ప్రశాంత్


అభిషేక్

పెగడపల్లి(ధర్మపురి): పెగడపల్లి మోడల్ స్కూల్లో ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగంలో సిద్దుల ప్రశాంత్ 970, గునుక అఖిల 942, కనకం త్రిష 939, బైపీసీలో రాచర్ల శివాణి 951, పూజిత 894, సీఈసీలో జెట్టి అభిషేక్ 916 మార్కులు సాధించారు. ఫస్టియర్ సీఈసీలో ఎ.కార్తీక 442, ఎంపీసీలో బండారి స్పందన 441, బైపీసీలో నెల్లి ఐశ్వర్య 415 మార్కులతో సత్తా చాటారని ప్రిన్సిపాల్ రవి తెలిపారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల మండలంలోని కండ్లపల్లి ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో కావ్యశ్రీ 463, బైపీసీలో ఎ.వైష్ణవి 425, సీఈసీలో వైష్ణవి 470 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో కృష్ణప్రియ 977, బైపీసీలో మేఘన 944, సీఈసీలో నవత 967 మార్కులతో సత్తా చాటారని ప్రిన్సిపాల్ నాగ సుధారాణి తెలిపారు.


వైష్ణవి



హారిక


నిషశ్రీ

రాయికల్(జగిత్యాల): మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్లో ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగంలో వైష్ణవి 983, బైపీసీలో హారిక 976, సీఈసీలో నిషశ్రీ 943, ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో ప్రణయ 449, బైపీసీలో సంతోషిని 404, సీఈసీలో అక్షయ 467 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు.

మెట్‌పల్లి: పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో ఎంపీసీ ఫస్టియర్ విభాగంలో ప్రవళిక 461, సెకండియర్‌లో సౌమ్య 954 మార్కులు సాధించారు. సెకండియర్ బైపీసీ, సీఈసీ విభాగాల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణులయ్యారు. వారిని ప్రిన్సిపాల్ ఆనందం అభినందించారు.

కొండగట్టు అంజన్న ఆదాయం రూ.1.54కోట్లు


లడ్డూ ప్రసాదం టికెట్లు విక్రయిస్తున్న అధికారులు

కొండగట్టు(చొప్పదండి): జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీఆంజనేయస్వామికి రూ.1,54,13,395 ఆదాయం సమకూరింది. మూడు రోజులపాటు కొనసాగిన హనుమాన్ చినజయంతికి హాజరైన భక్తులు వివిధ రూపాల్లో స్వామివారికి కట్న, కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా బుధవారం వాటి లెక్కింపు చేపట్టారు. లడ్డూ ప్రసాదం ద్వారా రూ.74,12,825, పులిహోర ద్వారా రూ.14,86,120, మాల విరమణ ద్వారా రూ.36,60,600, కేశఖండనం ద్వారా రూ.12,01,550, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.15,52,300 నగదు సమకూరినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు.

ఎలక్ట్రికల్ షాప్‌లో అగ్ని ప్రమాదం

వెల్గటూర్(ధర్మపురి) : మండల కేంద్రంలోని సాత్విక కూలర్ మానుఫ్యాక్చరర్స్ ఎలక్ట్రికల్ షాపులో బుధవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సాయంత్రం సమయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి, దుకాణంలోని కూలర్లు, ఫ్యాన్లు, ఇతర ఎలక్ట్రికల్ సామగ్రి కాలిపోయాయి. యజమాని భాస్కర్‌తోపాటు చుట్టుపక్కలవారు మంటలు ఆర్పివేశారు. ఈ ఘటనతో సుమారు రూ.3 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

పాముకాటుతో మహిళ మృతి

మల్లాపూర్(కోరుట్ల): పాముకాటులో ఓ మహిళ మృతిచెందింది. స్థానికుల వివరాల ప్రకారం.. మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ తండాకు చెందిన భూక్య సునీత (33) వ్యక్తిగత కారణాలతో కొంతకాలంగా నడికుడలోని తన అక్క గుగ్లావత్ కవిత ఇంట్లో ఉంటోంది. మంగళవారం రాత్రి భోజనం చేసి, ఇంటి ఎదుట నేలపై నిద్రించింది. బుధవారం తెల్లవారుజామున ఆమె చేతిపై పాము కాటు వేయడంతో కేకలు వేసింది. కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. మృతురాలి అత్త భూక్య దేవి కరుణాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ లాడ్జిలో 8మంది పేకాటరాయుళ్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. బుధవారం రాత్రి సింధూర కళాశాల రోడ్డులో ని ఓ పెద్ద లాడ్జిలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ క్రమంలో 8మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారినుంచి సుమారు రూ.రెండు లక్షలు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల కోసం ఎన్టీపీసీ పోలీసులకు అప్పగించారు.

జాతీయ రహదారిపై కారు బీభత్సం

- తొలుత బైక్‌ను, తర్వాత చెట్టును ఢీకొట్టిన వైనం
- నలుగురికి గాయాలు
- బాధితుల్లో ఒకరి పరిస్థితి విషమం

బుగ్గారం(ధర్మపురి): జాతీయ రహదారిపై ఓ కారు బీభత్సం సృష్టించింది. తొలుత బైక్‌ను, ఓ వ్యక్తిని, తర్వాత చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లాకు చెందిన కందుల గంగారాం తన బంధువులు నలుగురితో కలిసి బుధవారం కారులో కొండగట్టు నుంచి ధర్మపురి వైపు వెళ్తున్నాడు. బుగ్గారం మండలంలోని చిన్నాపూర్ శివారు 63వ జాతీయ రహదారిపై వాహనం అదుపుతప్పి, బైక్‌పై వెళ్తున్న గ్రామానికే చెందిన సల్లూరి కిశోర్‌గౌడ్, రోడ్డు పక్కనున్న గోనె రాజయ్యలను ఢీకొట్టింది. ఈ ఘటనలో కిశోర్‌గౌడ్ దూరంగా ఎగిరిపడ్డాడు. ఇతనితోపాటు రాజయ్య తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం కారు రోడ్డుకు పక్కనున్న చెట్టును బలంగా ఢీకొట్టింది. వాహనం నడుపుతున్న గంగారాం, లోపల ఉన్న మిగలాబాయిలకు స్వల్ప గాయాలయ్యాయి. కిశోర్‌గౌడ్ పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు అతన్ని కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి, రాజయ్యను జగిత్యాలకు తరలించారు. ఈ ఘటనపై ఇంకా కేసు నమోదు చేయలేదని బుగ్గారం పోలీసులు తెలిపారు. కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

'ఎస్వీజేసీ' విజయదుందుబి



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

కరీంనగర్: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ ఫలితాలలో ఎస్వీజేసీ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఫస్టియర్‌లో బైపీసీ ఈ.దిలీప్(438), ఎంపీసీ టి.లిఖిత్‌గౌడ్(467), ఎంఈసీ వినయ్(488), సీఈసీ ఎం.వైష్ణవి(481), టి.కల్యాణి (466), పి.లిఖిత(466), ఎం.స్ఫూర్తి(465), ఎస్.లావణ్య(465), సీహెచ్.తేజరామ్(465), కె.అక్షర(463), కె.కార్తీక్(463), ఎస్.రక్షిత(463), ఎన్.వర్షిత(463), పి.అనన్య(463), బైపీసీలో ఈ.దిలీప్(438), ఈ.హర్షిత(436), స్ఫూర్తి(435), కె.రోహిణి(433), జె.పద్మశ్రీ(433), ఎస్.రిషిత(433), ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జి.గణేశ్ (989),జె.సంతోష్(989), బి.రాహుల్(989), జి.సాయి భువన(988), జె.హర్షిత(987), ఏ.అంజుశ్రీ(986), ఎం.శ్రీరామ్(986)మార్కులు సాధించారు. వీరిని డైరెక్టర్లు మహిపాల్, వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోశ్‌రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

'సాన్వీ' జయకేతనం


విద్యార్థులను అభినందిస్తున్న సాన్వీ కరస్పాండెంట్లు మునీందర్, ప్రసాద్

కొత్తపల్లి(కరీంనగర్): రేకుర్తి సాన్వీ డిఫెన్ అకాడమీ, జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో జయకేతనం ఎగురవేసినట్లు యాజమాన్యం ఎర్రంశెట్టి మునీందర్, సిరిపురం ప్రసాద్ తెలిపారు. ఇంటర్ సెకండియర్‌లో పోగాకు విశాల్ 985, దిడ్డి సాయిచరణ్ 979, విజ్ఞాన్ రెడ్డి 978, నస్పూరి ప్రసిదేర్ 976, లాడే అభిలాష్ 968, ఈశ్వర్ 959 మార్కులు సాధించగా, ఫస్టియర్‌లో రాచకొండ రాజు, శివరాం గౌడ్, రాజకుమార్, మనిచరణ్ తేజలు 464,458,457 మార్కులు సాధించారన్నారు.

మెరిసిన 'అల్ఫోర్స్' విద్యార్థులు


మార్కులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు, విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

కొత్తపల్లి(కరీంనగర్): ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్, మహారాష్ట్రలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో మెరిశారు. కరీంనగర్‌లోని అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి టాపర్లను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి సన్మానించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470మార్కులకు గాను టి.శృతి, సి.హెచ్.శ్రీహిత, వి.ప్రణవి, ఏ.శశిప్రీతమ్, కె.వర్షిత్, కె.రుత్విక్, ఎస్.కార్తి కేయ, కె.సృజల్, టి.వర్షిత, యమ్.శ్రీవర్ష, పి.జి.ప్రియామృత, కె.వర్షిణి, ఇ.ప్రసన్న, యమ్.రుత్విక, జి.లక్ష్మీప్రసన్న, కె.అభిలాషలు 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. 65 మంది విద్యార్థులు 467 మార్కులు, 117 మంది 466మార్కులతో సత్తాచాటారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో 440మార్కులకుగాను బి.నీలిమ 438 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమస్థానంలో నిలవగా 8మంది 437 మార్కులు, 25 మంది 436మార్కులతో అత్యున్నత స్థానంలో నిలిచారు. జూనియర్ ఇంటర్ ఎంఈసీలో 500 మార్కులకుగాను టి.అఖిల్ 494మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమర్యాంకులో నిలవగా.. ఎం.సహస్రరెడ్డి 493, వి.అక్షయ్‌వర్ధన్ 493, సీఈసీలో 500 మార్కులకుగాను ఎస్.సృష్టిత 492, బి.గ్రీష్మ 491 మార్కులు సాధించినట్లు నరేందర్‌రెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 1000మార్కులకు గానూ కె. కార్తీక్‌బాబు, టి.సాహిత్యలుత 993మార్కులతో రాష్ట్రస్థాయిలో మొదటిస్థానం నిలవగా, ఎల్.హర్షి త, బి.నిహారిక 992, ఎం.పల్లవి, డి.శివాంజలి, పి. విశ్వాణి, కె.మిత్రా, ఎల్.అస్మిత, మారియామావిన్, జి.ఉమాకాంత్ 991మార్కులతో సత్తాచాటడం సంతోషంగా ఉందన్నారు. బైపీసీలో 1000 మార్కులకుగాను సి.హెచ్. నిఖిల్, బి.అమిత 990, ఏ.శ్రీనిధి మార్కులు సాధించారు. సీఈసీలో ఎం.వినమ్రత, జి.మహేష్‌కుమార్‌లు 974 మార్కులు, నిమ్రా అజ్మీ 978, ఎం.నజీర్ 972 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో 'ట్రినిటి' ప్రభంజనం


విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

కరీంనగర్: ఇంటర్ ఫలితాల్లో 'ట్రినిటి' విద్యాసంస్థలు ప్రభంజనం సృష్టించాయి. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను ఎ.యశ్వంత్, సీహెచ్ మణిదీప్, బి.వైశాలి, అస్ఫియా నూరిన్, జి.అజయ్, ఏ.సాత్విక్, టి.రవళి 468 రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులు సాధించారు. షిఫా షకీల్, బి.సాహితి, బి.శ్రావ్య, ఎస్.వైష్ణవి, ఎస్.సంజన, కె.ప్రణతి, పి.శ్రావ్య, బి.హితేష్, డి.మహేశ్, బి.డేవిడ్ రాజు, ఆర్. నవదీప్, ఎస్.మేఘన, ఓ.శ్రీచందన, ఏరం నాజ్, 15 మంది 467మార్కులు, 23 మంది 466 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 449 మార్కులకు బి.సింధు 438 మార్కులు, జె.అంజనీ, సుమయ్య ఫాతిమా, అనీకా ఇఫ్ఫాత్, టి.ప్రసన్న, ఆర్.సృజనకుమార్, 5 మంది 437 మార్కులు, 9 మంది విద్యార్థులు 436 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను జి.రమ్య 487 మార్కులు, మేఘనాథ్ 485 మార్కులు సాధించారు. ఎంఈసీ విభాగంలో 500 మార్కులకుగాను రిషిక శర్మ 488 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను బి.ప్రశాంత్ 992 మార్కులు, ఎస్.అభినయ 991 మార్కులు ఎన్.లహరి, పి.శ్రీవిద్య, వి.శ్రీతేజ, టి.ప్రవళిక, జి.మహాలక్ష్మి, ఐదుగురు 990 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో నిదా హర్మీన్, కె.రాణి, మెం జబీన్ 990 మార్కులు సాధించారు. 989 మార్కులు ఆరుగురు, 988మార్కులు నలుగురు సాధించారు. సీఈసీ విభాగంలో 1000 మార్కులకు గాను డి.సంజన 976 మార్కులు సాధించారు. కళాశాలల ఫౌండర్, చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళికతో నిష్ణాతులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఇలాంటి ఫలితాలు సాధించడం సాధ్యమైందని, రానున్న కాలంలో మరింత ఉన్నతమైన విద్యార్థులను తయారు చేయడంలో ట్రినిటి విద్యాసంస్థలు ముందుంటాయని తెలిపారు. చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థి నందాల సాయికిరణ్ యుపీఎస్సీ పరీక్షలో ఆల్ ఇండియా 27వ ర్యాంకు సాధించారని తెలిపారు.

'ఎస్‌ఆర్' సంచలనం



విద్యార్థులను అభినందిస్తున్న తిరుపతి

తిమ్మాపూర్: ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్ ఎస్‌ఆర్ జూనియర్ కళాశాలల విద్యార్థులు సంచలనం సృష్టించారు. జిల్లాలోని ఆరు బ్రాంచ్‌లకు చెందిన ఫస్ట్, సెకండియర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాలల జోనల్ ఇన్‌చార్జి నేదురు తిరుపతి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గుజ్జుల సాయిమణిదీప్‌రెడ్డి 992 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండో ర్యాంకు పొందగా, జిల్లాలో అగ్రస్థానంలో నిలిచాడు. కన్న మణిదీప్, సీహెచ్ హన్సిక 991మార్కులు, ఎన్.వైష్ణవి, నామసాని వినూత్న, టి.ప్రభాస్ 990మార్కులు సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470మార్కులకు పోగుల ఆశ్రిత్ 468మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచాడు. బండ అక్షయ, సామర్ల దీక్షిత్, టి.సంధ్య, సీహెచ్.కావ్య, ఈ పావని, కె.వినీల, యూ.శ్రీమై 467మార్కులు సాధించారు. మరో 29మంది 466 మార్కులు సాధించారు. 460పైన సుమారు 100మంది విద్యార్థులకుపైగా ఉన్నట్లు తిరుపతి తెలిపారు. బైపీసీ మొదటి సంవత్సరంలో కళాశాలలకు చెందిన కె.జాహ్నవి, ఎస్.పూజిత, పి.శ్రీహాసిని 436 మార్కులు సాధించి రాష్ట్రర్యాంకులు పొందారు. డి.ప్రత్యూష 435 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాళ్లు నాగార్జునరెడ్డి, ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి, మారుతి, డీన్ రవీందర్‌రెడ్డి, అశోక్, అధ్యాపకులు సన్మానించారు.

సత్తాచాటిన శ్రీ చైతన్య


విద్యార్థులను అభినందిస్తున్న విద్యా సంస్థల అధినేత రమేశ్‌రెడ్డి

కరీంనగర్: ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో భూక్య హారిక 988, జి.మహాలక్ష్మి 988, బైపీసీలో ఎం.వివేక్ 987, ఎంఈసీ లో టి.హారిక 965, సీఈసీలో జె.ప్రశాంత్ 972 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఆర్.వైష్ణవి 468మార్కులు, జి.శ్రీనిత్య, బి.వర్షిత్, బి.అక్షర, ఎస్. విష్ణువర్ధన్‌లు 467మార్కులు, 14 మంది విద్యార్థులకు 466 మార్కులు సాధించారు. బైపీసీలో ఎస్.భార్గవి, ఎస్.మేఘన శ్రీ, ఎ.అభ్యుదయ 436 మార్కులు, జి.మధుహాసిని 435, ఎంఈసీలో ఆర్.హన్సిక 473, సీఈసీలో ఎ.మధుమిత 484 మార్కులు సాధించారు. వీరిని విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేశ్‌రెడ్డి సత్కరించారు. డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్‌మోహన్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాక్రిష్ణ, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.